పత్రికాప్రకటన                                                    కాకినాడ, ఆగస్టు 25, 2018.

జిల్లాలో వరదల మూలంగా రెండు ప్రాంతాలలో జారీ చేసిన మొదటి ప్రమాద హెచ్చరికను తొలగించడం జరిగిందని, ప్రాణ నష్టం లేకుండా అన్ని ప్రాంతాలలో ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు.

శనివారం సాయంత్రం కలక్టరేట్ కోర్టు హాలు నుండి సబ్ కలక్టర్లు, ఆర్‌డిఓలు, తహశిల్దార్లు, ఎంపిడిఓలతో వరద ప్రాంతాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలపై జాయింట్ కలక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాల్లో ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో, ఇళ్ళల్లో త్రాగు నీరు నిల్వ చేసుకున్న డ్రైనేజీల్లోను దోమలు ప్రబలే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతాలలో డిపిఓ సక్కింగ్ మెషిన్ పెట్టి నీటిని తోడి దోమలు లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ ఛానల్స్‌లో చెత్త లేకుండా ఇరిగేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఆశ, ఎఎన్ఎం , వైద్యాధికారులను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించి తనిఖీలు చేయాలన్నారు. క్లోరిన్ బిళ్ళలు నాలుగైదు రోజులకు సరిపడే విధంగా ప్రతీ కుటుంబానికి పంపిణీ చేయాలని, అవి వాడే విధానం పై అవగాహన కల్పించాలన్నారు. వైరల్ జ్వరాలున్న చోట మెడికల్ క్యాంపులు పెట్టి రక్త నమూనాలు సేకరించి తగు వైదం అందజేయాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశాలు కలిసి సమన్వయంతో పని చేయాలని డిఎంహెచ్ఓకు ఆదేశించారు. డెంగ్యూ కొన్ని ప్రాంతాల్లో నమోదైనందున ఆయా ప్రాంతాల్లో వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. డిఎంహెచ్ఓ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ప్రత్యేకాధికారులు ఆయా పనులపై శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. దోమల నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయించాలని డిపిఓకు ఆదేశించారు. కిరోసిన్, బియ్యం వరద ప్రభావిత ప్రాంతాలలో అందజేయడం జరిగిందని ఆ వివరాలను సమర్పించాలని డిఎస్ఓను జేసి ఆదేశించారు. పక్కా ఇళ్లు, కచ్చా ఇళ్ళు, పశవుల పాకలు పడిపోయినా, నీట మునిగినా, పాక్షికంగా దెబ్బతిన్నా నష్ట పరిహారం ఎంత అందజేయాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చెల్లించేలా తహశిల్దార్లు, ఆర్ఐలు, విఆర్ఓలు తగు చర్యలు చేపట్టాలని జేసి ఆదేశించారు. వరదలను సమర్ధవంతంగా ఎదుర్గొన్నందుకు సంబంధిత అధికారులను జేసి అభినందించారు. పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆయన సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ వారు వాటర్ ట్యాంక్‌లను శుభ్ర పర్చుట, క్లోరినేషన్ పైపులు పాడైతే కలుషిత నీరు దానిలో చేరకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు పంచాయతీ సెక్రటరీల సహకారంతో చేపట్టాలని జేసి సంబంధిత ఎస్ఇని ఆదేశించారు. లంక గ్రామాలలో పంటలు పాడైనా, పంట ఎక్కడ నష్టం జరిగినా , మునిగిపోయినా ఆ వివరాలను సేకరించి ప్రణాళిక ప్రకారం తగు చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఆవులు, దూడలు, గొర్రెలు, మేకలు వరదల్లో చనిపోయిన వివరాలు సేకరించి, నివేదికలు పంపించాలని, దాణా పంపిణీ తదితర చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక శాఖ జేడిని జాయింట్ కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రమేష్ కి,షోర్, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణారావు, వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాద్, డిఎస్ఓ పి.ప్రసాదరావు, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )